ఓవర్ లోడ్‌తో వెళ్తున్న పది లారీల సీజ్

పట్టుబడిన లారీ

మంచిర్యాల ఏసీసీ, మార్చి 22: ఓవర్ లోడ్‌తో వెళ్తున్న లారీలను పోలీసులు సీజ్ చేశారు. రామగుండం సీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురు, శుక్రవారాల్లో (రెండు రోజుల పాటు) మంచిర్యాల ఐబీ చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పది లారీలను సీజ్ చేసి రవాణ శాఖ అధికారులకు అప్పగించినట్లు మంచిర్యాల ట్రాఫిక్ సీఐ నరేశ్ కుమార్ తెలిపారు. ఇసుక, మట్టి, యాష్, కర్రకు సంబంధించిన ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న లారీలను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఓవర్‌లోడ్‌తో వెళ్లడం ద్వారా డ్రైవర్స్‌కి లారీ బ్యాలెన్స్ చేయడం కష్టతరమవుతుందని, దీంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. సీజ్ చేసిన లారీలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఈ తనిఖీలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాల బస్సు సీజ్

సీజ్ చేసిన బస్సు

బెల్లంపల్లి, మార్చి 22 : మందమర్రి సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల బస్సును శుక్రవారం జిల్లా మోటార్ వెహికిల్ అధికారులు సీజ్ చేశారు. అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఖాసీం ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ 2 ఇంక్లైన్ బస్తీ వద్ద తనిఖీలు చేపట్టి బస్సు ఫిట్‌నెస్ లేదని గుర్తించారు. దీంతో బస్సును సీజ్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఖాసీం తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి ఫిట్‌నెస్ లేని బస్సులను నడిపితే మోటార్ వెహికిల్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మోటార్ వెహికిల్ సిబ్బంది ఉన్నారు

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

By This deed I, The undersigned **NEHA D/o MOHAMMED RAFEEQ** H.NO.8-1-133/8,Shanthi Nagar ,Nirmal Town & Mandal, Nirmal Dist. TS. 504106. have Changed My Name to **NEHA RAFEEQ D/o MOHAMMED RAFEEQ** For All Future Purpose

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

టార్గెట్ 100 %

- గ్రామ పంచాయతీల్లో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి
- ఇప్పటివరకు 80 శాతం పూర్తి

గుడిపేటలో పన్ను వసూలు చేస్తున్న కార్యదర్శి మల్లేశ్

హాజీపూర్, మార్చి 22 : జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పన్నుల వసూళ్లు వంద శాతం సాధించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. మండల పంచాయతీ అధికారులతో పాటు గ్రామ కార్యదర్శులు పన్నులు వసూలు చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 80 శాతం పన్నుల వసూలు చేయగా మిగతా 20 శాతం ఈ నెలాఖరు వరకు పూర్తి చేస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు తమ ఆస్తి పన్నులను చెల్లించేందుకు కొందరు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండగా మరి కొందరి ఇంటికి వెళ్లి అడిగితే కానీ చెల్లించడం లేదు. జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేస్తున్నది. ఇంటి పన్నులు, వాణిజ్య పన్నులు, మంచి నీటి బిల్లుల వసూళ్లు వంద శాతం సాధించేలా అధికారులు ఒత్తిడి పెంచడంతో గ్రామాల్లో పన్నుల వసూళ్ల కోసం నిరంతరాయంగా స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. జిల్లాలో 310 గ్రామ పంచాయతీల ద్వారా ఇంటి పన్నులు, ఇతర పన్నుల ద్వారా రూ. 8,10,61000 వసూలు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు రూ. 6 కోట్ల 50 లక్షలు వసూలయ్యాయి. మిగతా రూ. 1.50 కోట్ల పన్నులను ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఇంకా 20 శాతం...

వంద శాతం పన్నులు వసూలు చేసి జిల్లాను అగ్రభాగాన నిలుపాలని ఉన్నతాధికారులు ఇచ్చిన సూచనల మేరకు జిల్లా అధికారులు పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులు (ఎంపీవోలు), ఎంపీడీవోలతో ప్రత్యేకంగా సమావేశాలను నిర్వహించి పన్నుల వసూళ్లలో వేగం పెంచాలని ఆదేశాలను ఇచ్చారు. జిల్లాలోని 310 గ్రామ పంచాయతీల్లో ఇప్పటి వరకు 80 శాతం వరకు వసూలు కాగా మార్చి నెలాఖరు 100 శాతం పూర్తి చేస్తామని పేర్కొంటున్నారు. ఇందుకోసం అంతా సమష్టిగా పని చేయాలని జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులకు పదేపదే సూచిస్తున్నారు. మండల పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో పన్నుల వసూళ్లు వేగవంతం చేశారు. మరింత దృష్టి సారిస్తే తప్ప లక్ష్యం చేరేలా కనిపించడం లేదు.

పంచాయతీ కార్యదర్శులకు సూచనలిచ్చాం

జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పన్నులను వంద శాతం వసూళ్లను చేరుకునేలా ఇప్పటికే 80 శాతం వసూల్లు చేశాం. మిగతా లక్ష్యాన్ని ఈ నెలాఖరులోగా లక్ష్యాన్ని చేరుకోవాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాం. వసూల్లు లక్ష్యాన్ని చేరుకోలేదో అక్కడ 100 శాతం పన్నులు వసూళ్లు చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులను ఇంటింటికీ పంపించి పన్నుల వసూళ్లు చేయిస్తాం. పన్నుల బకాయి ఉన్నవారు సకాలంలో పన్నులను చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పన్నుల వసూళ్లపై నిరంతరంగా పర్యవేక్షిస్తూ అప్రమత్తం చేస్తున్నాం. పన్నులు సకాలంలో చెల్లిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది.

- జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు

నస్పూర్‌లో పోలీస్ కవాతు

నస్పూర్‌లో కవాతులో పాల్గొన్న మంచిర్యాల డిసీపీ ప్రకాశ్, పోలీస్ అధికారులు

సీసీసీ నస్పూర్, మార్చి 22: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కేంద్ర బలగాలతో నస్పూర్‌కాలనీ జీటీ హాస్టల్ నుంచి ప్రారంభమైనా పోలీస్ కవాతు నస్పూర్‌కాలనీ, గోదావరికాలనీ షిర్కె చౌరస్తా మీదుగా రాయల్ టాకీస్ ఏరియా, సీసీసీ కార్నర్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం నుండి నస్పూర్‌కాలనీ జీటీ హాస్టల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆకుల అశోక్, సీసీసీ నస్పూర్ ఎస్ఐ రవికుమార్, హాజీపూర్ ఎస్ఐ సురేశ్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

దండేపల్లి, మార్చి 22 : మండలంలోని తాళ్లపేటకు చెందిన నిరుపేద యువతి కన్నేపల్లి రమ్య వివాహానికి స్థానిక ఎంపీటీసీ కందిహేమలత-సతీశ్ రూ.5వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అడాయి కాంతారావు, లింగారావు, మాజీ ఎంపీటీసీ టీ రాజయ్య, నాయకులు కొంపల నర్సయ్య, సాధిక్, మధు, సందాని, ప్రశాంత్, సోహైల్, బబ్లూ, సత్తయ్య, సాయి, విఘ్నేశ్, అంజి, గణేశ్, తదితరులు ఉన్నారు.

సోలార్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలి

- సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణ

సోలార్ ప్లాంట్ పనులను పరిశీలిస్తున్న డైరెక్టర్, జీఎం సంజీవరెడ్డి

చెన్నూర్ రూరల్, మార్చి 22: చెన్నూర్ మండలంలోని శివలింగాపూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ నుంచి విద్యుత్ ఉత్పత్తిని వచ్చే నెల 15 వరకు ప్రారంభించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణ సూచించారు. మండలంలోని శివలింగాపూర్ సమీపంలో మూతపడ 2 ఇంక్లైన్ గని ఆవరణలో నిర్మిస్తున్న 11 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ..సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో పాలు పంచుకోవడం ఎంతో అభినందించదగిన విషయమని పేర్కొన్నారు. రక్షణతో కూడిన నిర్మాణ పనులను చేపట్టాలని తెలిపారు. ఇందులో సోలార్ జనరల్ మేనేజర్ జానకిరాం, ఎస్‌వో టూ డైరెక్టర్‌కేవీరావు, సోలార్ డీజీఎంలు శ్రీనివాస్, అప్పారావు, ఏరియా వర్క్ షాప్ డీజీఎం రవీందర్ తదితరులు ఉన్నారు.

బొగ్గు రవాణాలో వేగం పెంచాలి

శ్రీరాంపూర్, మార్చి 22: ఉత్పత్తి చేస్తున్న బొగ్గును ఆలస్యం చేయకుండా వెంటనే రవాణా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలో ఆయన పర్యటించారు. ఏరియా జీఎం మేనేజర్ సంజీవరెడ్డితో కలిసి స్టోర్స్, ఓసీపీతో పాటు కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌ను సందర్శించారు. స్టోర్స్‌లో పనిముట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, ఉపరితల గనులకు కావాల్సిన యంత్రాల పనిముట్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీలోని కంట్రోల్ రూం, సెకండరీ సైజర్, సీ2 కన్వేయర్ బెల్ట్ వద్ద బొగ్గు రవాణాను పరిశీలించారు. నిరంతరం బొగ్గు రవాణా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టోర్స్ జీఎం మాచరయ్య, ఎస్వోటూ డైరెక్టర్ కేవీ రావు, ఆఫీస్ ఆఫ్ సీహెచ్‌పీల జీఎం కేశవరావు, ఏరియా ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, స్టోర్స్ డీజీఎం యాదయ్య, వర్క్‌షాప్ డీజీఎం రవీందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, గని మేనేజర్ బ్రహ్మాజీ, తదితరులున్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్ట్

మంచిర్యాల ఏసీసీ, మార్చి 22: ఇనుప సామగ్రి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బుధవారం మంచిర్యాల ఎంసీసీ కంపెనీ ప్రహరీ దూకి తాళం పగులగొట్టి ఓ ఇంట్లోకి చొరబడి అందులో ఉన్న ఇనుప సామాగ్రిని దొంగలించారు. ఆ సామగ్రిని వెంట తీసుకువచ్చిన ఆటో ట్రాలీలో ఎక్కిస్తుండగా అక్కడికి వచ్చిన ఎంసీసీ కంపెనీకి చెందిన సిబ్బందిని చూసి ఆటో ట్రాలీని వదిలి పారిపోయారు. గురువారం కంపెనీ ఇన్‌చార్జి కారంపూడి విజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు విచారణ ప్రారంభించారు. దొంగతనం చేసిన వ్యక్తులు శ్రీరాంపూర్‌కు చెందిన మోతే రమేశ్, మంచిర్యాల సాయికుంటకు చెందిన జనగామ దినేశ్, ఒడ్డెర కాలనీకి చెందిన కుక్క సమ్మయ్య శుక్రవారం ఆటో కోసం వచ్చినట్లు అనుమానం వచ్చిన వారిని వెంటనే పట్టుకొని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నారన్నారు. వెంటనే అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్ఐ మహేందర్ పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన వ్యక్తికి రిమాండ్..

చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ తెలిపారు. మంచిర్యాలకు చెందిన పెద్ది భరత్ ఫిబ్రవరి 8న రాత్రి హమాలీవాడలోని మేనమామ ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా చిన్న మైసమ్మ ఆలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి చోరీకి పాల్పడ్డారు. భరత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేసి ఫిబ్రవరి 27 న జాఫర్‌నగర్ కు చెందిన ఒకరైన కిచ్చి అర్జున అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. మరో నిందితుడు రాథోడ్ భవన్‌ను శుక్రవారం పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ బన్సీలాల్, ఎస్ఐ మహేందర్ పాల్గొన్నారు.

ఇసుక డంప్‌ల సీజ్

ఇసుక డంప్‌ల వద్ద రెవెన్యూ, మైనింగ్ సిబ్బంది

మంచిర్యాల అర్బన్, మార్చి 22 : మంచిర్యాల పట్టణ సమీప పాత మంచిర్యాలలోని మధురానగర్‌లో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంప్‌లను శుక్రవారం రెవెన్యూ, మైనింగ్ అధికారులు దాడి చేసి సీజ్ చేశారు. సుమారు 150 ట్రిప్పులకుపైగా ఇసుకను సీజ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో మంచిర్యాల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ అజీజ్, మైనింగ్ ఎస్ఆర్వో రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పశువులను వడదెబ్బ నుంచి కాపాడుకోవాలి

టీకా వేస్తున్న పశు వైద్యురాలు సరిత

హాజీపూర్, మార్చి 22 : వేసవి కాలంలో రైతులు తమ పశువులను వడదెబ్బ నుంచి కాపాడుకోవాలని జిల్లా పశువైద్యాధికారి రమేశ్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి మాట్లాడుతూ వడదెబ్బ నుంచి రక్షించుకునేందుకు పందిళ్ళను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తగినంత మేత, సాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వేంపల్లి గ్రామంలో 155 గేదెలు, 62 ఆవులకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు సరిత, శాంతి రేఖ, ఎల్ ఎస్ఏ అగ్నివేశ్, వీఏ స్వప్న, వైద్య సహాయకులు నారాయణ, సికిందర్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

మందమర్రి, మార్చి 22: మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో పేకాడుతున్న నలుగురిని మందమర్రి పోలీసులు పట్టుకున్నారు. గాంధీనగర్‌లో పేకాడుతున్నారనే సమాచారం మేరకు శుక్రవారం తనిఖీలు చేయగా శివరాత్రి రాజు తన ఇంట్లో నలుగురితో పేకాడుతుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. పట్టుబడిన వారిలో బోడు బాలాజీ, మిరియాల శంకర్, కొలిపాక ఉదయ్‌కిరణ్ ఉన్నారని వారి వద్ద నుంచి రూ.8100 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యాసరచన పోటీలో ప్రతిభ

విద్యార్థికి నగదు బహుమతి అందిస్తున్న డీఈవో యాదయ్య

సీసీసీ నస్పూర్, మార్చి 22: ఫైనాన్షియల్ లిటరసీ వారోత్సవాల సందర్భంగా ఆర్‌బీఐ ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని తీగల్‌పహాడ్ జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి గోనె ప్రసన్నకుమార్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించాడు. శుక్రవారం మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.2వేల నగదు బహుమతి అందించారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి పోటీ పరీక్షలు, టాలెంట్ టెస్టుల్లో తప్పని సరిగా పాల్గొనాలని కోరారు. తీగల్‌పహాడ్ పాఠశాల హెడ్‌మాస్టర్ రామన్న, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి

మందమర్రి, మార్చి 22: మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ వద్ద, మారుతీనగర్ కాలనీలో రామగుండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ శుక్రవారం వేర్వేరుగా తనిఖీలు నిర్వహించి గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ శశీధర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. రైల్వేట్రాక్ సమీపంలో గంజాయిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు రామగుండం టాస్క్‌ఫోర్స్ ఎస్ఐలు ఉపేందర్, లచ్చన్న సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా చెంచు కాలనీకి చెందిన ఆవుల షారూక్ గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 1100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టణ ఎస్ఐ రాజశేఖర్ మారుతీనగర్‌లో తనిఖీలు నిర్వహించగా అదే కాలనీకి చెందిన మక్కల గంగాధర్ గంజాయితో పట్టుబడ్డాడు. అతని వద్ద నుంచి 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.40 వేలు ఉంటుందని సీఐ తెలిపారు. ఈ మేరకు ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. షారూక్‌ను విచారించగా తన సోదరుడు లాడెన్‌తో కలిసి ఈ వ్యాపారం కొనసాగిస్తున్నానని అంగీకరించినట్లు పేర్కొన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుంచి గంజాయిని తక్కువ ధరకు తీసుకువచ్చి ఈ ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు అంగీకరించినట్లు సీఐ తెలిపారు.

గర్భిణులకు సీమంతాలు..చిన్నారులకు అన్నప్రాసనలు

మంచిర్యాల అర్బన్, మార్చి 22 : పోషణ పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని రాంనగర్ సెక్టార్ పరిధిలోని ఎన్‌టీఆర్ నగర్‌లోని నాలుగు అంగన్ వాడీ కేంద్రాల్లోని గర్భిణులకు అంగన్‌వాడీ టీచర్లు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ సులోచనా దేవి ఆరోగ్యకరమైన జీవితానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు రేణుకాదేవి, సురేఖ, రాజేశ్వరి, పద్మావతి, ఆర్‌పీలు శారద, సవిత, ఏఎన్ఎం పద్మ, ఆయాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసనలు

తాండూర్, మార్చి 22 : గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూపారాణి అన్నారు. పోషణ పక్వాడ్‌లో భాగంగా శుక్రవారం మాదారం, తాండూర్ సెక్టార్‌ల పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్‌లలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాలు నిర్వహించారు. కాసిపేటలోని రాంపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ స్వరూపారాణి పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారం పోషక ప్రయోజనాలు గురించి తల్లులకు, సంరక్షకులకు, గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం తల్లులందరిచే పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

తాండూర్: అన్నప్రాసన చేస్తున్న సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు

మంచిర్యాల అర్బన్ : గర్భిణులకు సీమంతం చేస్తున్న అంగన్ వాడీ టీచర్లు

చెన్నూర్‌లో..

చెన్నూర్ రూరల్, మార్చి 22: చెన్నూర్ మండలంలోని కొమ్మెర గ్రామంలోని రెండవ అంగన్ వాడీ సెంటర్‌లో పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యత, పోషకాహారం, ఆరోగ్య జాగ్రత్తలపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ రజిత, అంగన్ వాడీ టీచర్లు సంగెం లక్ష్మి, భూపతి రమాదేవి, హెల్పర్ చెరుకు సునీత తదితరులు పాల్గొన్నారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, మార్చి 22 : భీమిని మండలంలోని రాంపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం, చిరుధాన్యాల ఆవశ్యకతపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి అవగాహన కల్పించారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లుపాల్గొన్నారు.

సింగరేణి

ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను అధిగమించాలి

- జీఎం (ఆర్‌అండ్‌డీ) ఎస్‌డీ ఎం సుభాని

ఆర్కే ఓసీపీని పరిశీలిస్తున్న జీఎం (ఆర్‌అండ్‌డీ) సుభాని

రామకృష్ణాపూర్, మార్చి 22: ఆర్కే ఓసీ, కేకే ఓసీలలో ఈ ఆర్థిక సంవత్సరం మిగిలిన పని దినాలలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను అధిగమించాలని సంబంధిత అధికారులకు జీఎం (ఆర్‌అండ్‌డీ) ఎస్‌డీ ఎం సుభానీ సూచించారు. శుక్రవారం జీఎం (ఆర్ అండ్‌డీ) ఎస్‌డీ ఎం సుభాని మందమర్రి ఏరియాలోని కేకే ఓసీ, ఆర్కే ఓసీని ఏరియా జీఎం మనోహర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం మిగిలిన పని దినాల్లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్య సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ప్రాజెక్టు ఆఫీసర్లకు, మేనేజర్లకు ఇతర అధికారులకు తగు సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఓసీ ప్రాజెక్టు అధికారి ఎం.గోవిందరావు, మేనేజర్ సుధీర్ జక్కులవార్, ఎం.శేఖర్ సీనియర్ సర్వే ఆఫీసర్, పీ మహేందర్ ప్రాజెక్టు ఇంజినీర్, కే. రామరాజు రక్షణ అధికారి, కేకే ఓసీ ప్రాజెక్టు అధికారి రమేశ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ సూర్యనారాయణ రాజు పాల్గొన్నారు.

కార్మికుల రక్షణపై నిర్లక్ష్యం చేయద్దు

- ఏఐటీయూసీ నేత సీతారామయ్య



దవాఖానలో కార్మికుడిని పరామర్శిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

శ్రీరాంపూర్, మార్చి 22: సింగరేణి కార్మికుల రక్షణకు యాజమాన్యం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని గుర్తింపు సంఘం, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ-1గనిలో ప్రమాదం జరిగిన స్థలాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ యాజమాన్యానికి ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణపై లేకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. యాజమాన్యం వెంటనే సేఫ్టీ ట్రైపార్టీయేట్ సమావేశాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్ దవాఖానలో చికిత్స పొందుతున్న కార్మికుడిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరభద్రయ్య, బాజీసైదా, కొమురయ్య, దాడి రాజయ్య, అఫ్రోజ్‌ఖాన్, కామెర వేణు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల రక్షణకు ప్రాధాన్యం

- శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి

మా